
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20 మంచిర్యాల

బుధవారం 16-8-2017





జిల్లా కేంద్రంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

త్రివర్ణ శోభితం

- జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న శకటాలు, స్టాళ్లు

71వ స్వాతంత్ర్య సంబరం, జిల్లాలో అంబరాన్నంటింది. వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలతో సర్వం త్రివర్ణశోభితమైంది. జిల్లాకేంద్రంలోని జడ్పీ బాలుర పాఠశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన పంద్రాగస్టు వేడుకలు, నయనానందకరంగా సాగాయి. ఇక్కడ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు పతాకావిష్కరణ చేయగా, అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్యంగా దేశభక్తిగేయాలపై విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలు, ఏర్పాటుచేసిన స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

◆ మంచిర్యాల టౌన్

వివరాలు 9 లో..

దృశ్యాలు మధ్య పేజీల్లో..

జాతీయ పతాకంతో విద్యార్థిని



సందేశం ఇస్తున్న ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు





జాతీయ పతాకానికి వందనం చేస్తున్న విప్, కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ డీసీపీ

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు

- ఖరీఫ్‌లో 69,700 ఎకరాలకు సాగునీరు
- డిసెంబర్‌కల్లా ఇంటింటికీ తాగునీరు
- రూ.16 కోట్ల 71 లక్షలతో హరితహారం
- కేసీఆర్ కిట్లతో ప్రభుత్వాసుపత్రుల్లో పెరిగిన ప్రసవాలు
- 71వ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు

అభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా తమ సర్కారు ముందుకెళ్తోందనీ, ఈ క్రమంలో ఎన్నికల హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ప్రణాళిక ప్రకారం శ్రమిస్తున్నారని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు అభిప్రాయపడ్డారు. జిల్లాకేంద్రంలోని జడ్పీ బాలుర పాఠశాల మైదానంలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాక జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. వివిధ ప్రాజెక్టులు, చెరువుల కింద ఖరీఫ్‌లో 69,700 ఎకరాలకు సాగునీరస్తామన్న ఓదెలు, డిసెంబర్ చివరి కల్లా ఇంటింటికీ తాగునీరు అందజేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మానవవనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా అపారసంపదను సృష్టించే పనిలో తమ ప్రభుత్వం నిమగ్నమైనట్లు వివరించారు.

◆ మంచిర్యాల టౌన్

9



ఎంపీ కవిత, తదితరులు



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్



జెండా ఊంఛా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

కన్నులపండువగా జెండా పండుగ

ఆసిఫాబాద్ రూరల్ : కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. వ్యవసాయమార్కెట్‌యార్డులో మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, డీపీవో కార్యాలయంలో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్, డీఆర్‌డీఏ కార్యాలయంలో డీఆర్‌డీఓ శంకర్, ఆటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌ఓ లక్ష్మణ్‌రంజిత్‌నాయక్, ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే కోవలక్ష్మి, పంచాయితీరాజ్ కార్యాలయంలో ఈఈ వెంకట్‌రావు, చిన్ననీటి పారుదల కార్యాలయంలో ఈఈ గుణవంత్‌రావు, జిల్లా గిరిజనాభివృద్ధి కార్యాలయంలో డీటీడీవో కృష్ణనాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో సుబ్బరాయుడు, జిల్లా సంక్షేమశాఖ కార్యాలయంలో డీడబ్ల్యువో సావిత్రి, కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి హేమలత, జిల్లా రవాణ కార్యాలయంలో ఎంవీఐ ఉమమహేశ్వర్‌రావు, జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయాల జిల్లా కార్యదర్శి ప్ర భాకర్, గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మర్సుకోల సరస్వతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తారబాయి, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో ఎంఎ రఫీక్, పశుసంవర్ధక కార్యాలయంలో జేడీ సురేష్, మత్స్యశాఖ కార్యాలయంలో జిల్లా అధికారి సాంబశివరావు, ఆర్టీసీలో డిపో మేనేజర్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మన్ గంధం శ్రీనివాస్, రాజంపేటలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఖాండ్రే విశాల్ జాతీయ జెండాను ఎగురవేశారు.



ఆసిఫాబాద్‌లో విద్యార్థుల నృత్యప్రదర్శన

ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు చేసిన పిరమిడ్స్, కేజీబీవీ విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, పోస్టు మెట్రిక్ పాఠశాల, శ్రీసరస్వతి శిశుమందిర్, సెయింట్ మేరీ, గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, జిల్లా పరిషత్ బాలుర, బాలికల, మైనార్టీ గురుకుల,వాసవీ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

ఆస్తుల పంపిణీ

ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆస్తులను శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్ పంపిణీచేశారు. స్త్రీనిధి కింద డ్వాక్రా మహిళలకు రూ. 12.35 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. గుడుంబా మానేసిన వారికి గొర్రెలు, ఆటోలు, ఫొటో కెమెరాలను పంపిణీ చేశారు. దళితబస్తీ కింద నలుగురికి ఒక్కొక్కరికి మూడెకరాల భూమి పత్రాలను పంపిణీ చేశారు.

సీడీల ఆవిష్కరణ

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాపై కలెక్టర్ పాడిన పాట, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించిన సీడీలను మండలి ఛైర్మన్ స్వామిగౌడ్ ఆవిష్కరించారు. అనంతరం దీనికి సంబంధించిన వీడియోను కలెక్టరేట్‌లో తిలకించారు.

ఇంటర్ ఉత్తములకు ప్రశంసాపత్రాల అందజేత

జిల్లాలో గత మార్చిలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్ ప్రశంస పత్రాలు అందజేశారు.

ఆకట్టుకున్న స్టాల్స్

ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్ పలువురిని ఆకట్టుకున్నాయి. ఆయా స్టాళ్లను మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్యే కోవలక్ష్మి, కలెక్టర్ చంపాలాల్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్‌లు పరిశీలించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, నీటి పారుదల శాఖ, వ్యవసాయశాఖ తదితర శాఖల శకటాలను ప్రదర్శించారు. జిల్లా వైద్య ఆ రోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, జిల్లా గ్రామీణా భివృద్ధిశాఖ శకటాలు ఉత్తమంగా నిలిచాయి.

మహిళ ఆత్మహత్య

శ్రీరాంపూర్ : మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ మండలం భగత్‌సింగ్‌నగర్‌లో సోమవారం రాత్రి పెండెం రజిత (23) అనే వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ముల్కల్ల భాగ్యమ్మ, బంధువుల ఆరోపణలు ఇలా ఉన్నాయి. తిర్యాణికి చెందిన ముల్కల్ల భాగ్యమల్లయ్య దంపతుల కుమార్తె రజితను శ్రీరాంపూర్‌లోని భగత్‌సింగ్ నగర్‌కు చెందిన పెండెం సాగర్‌తో 2016 సంవత్సరంలో వివాహం చేశారు. రెండు లక్షల రూపాయల కట్నం, ఇతర లాంచనాలు ముట్టజెప్పారు. పెళ్లి అనంతరం అదనపు కట్నం తేవాలని అత్తింటివారు తరచూ వేధించేసాగారు. పలుమార్లు పంచాయితీ పెట్టగా ఒప్పించుకుని నస్పూర్‌లోని విశ్రాంత కార్మికుల కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఇటీవల రజితకు కూతురు జన్మించడంతో తిరిగి సొంతింటికి వెళ్లారు. మళ్లీ తిరిగి కట్నం కోసం అత్తింటివారి వేధింపులు మొదలయ్యాయి. దీంతో పెద్ద మనుషుల సమక్షంలో అర ఎకరం భూమి ఇప్పించారు. తీవ్ర మనస్తాపం చెందిన రజిత సోమవారం రాత్రి ఉరివేసుకుంది. అదనపు కట్నం కోసం తన కూతురు హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని కుటుంబసభ్యులు ఆరోపించారు. తెలిపారు. సంఘటనా స్థలాన్ని జైపూర్ ఏసీపీ కవిత, శ్రీరాంపూర్ ఎస్సై రవిప్రసాద్‌లు సందర్శించి దర్యాప్తు చేశారు.



రజిత మృతదేహం, విచారణ చేస్తున్న జైపూర్ ఏసీపీ కవిత

జాతీయ పతాకానికి అవమానం

కాసిపేట : మండలంలోని ఉన్న గుళ్ల పొడ్ గిరిజన ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. స్వాతంత్ర్యదిన వేడుకల్లో భాగంగా మంగళవారం ఉపాధ్యాయురాలు జెండా ఎగరవేసి ఇంటికి వెళ్లింది. సాయంత్రం 6:30 దాటినప్పటికీ జెండాను దించలేదు. గాలి వానకు జెండా సగం కిందికి వేలాడింది. దీంతో స్థానిక పిల్లలు జెండాతో ఆడుకుంటున్నారు. సాయంత్రం 7 దాటినా అవగతం చేయలేయపోయారు.

మొరాయించిన జెండాలు

వాంకిడి : పంద్రాగస్టు వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ ఐసీడీఎస్ కార్యాలయాల్లో జాతీయ పతాకాలు మొరాయించాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లికార్జున్ పతాకాన్ని ఆవిష్కరిస్తుండగా పతాకానికి ముడిపడడంతో విద్యార్థితో పతాకాన్ని సవరించారు. ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ పతాకం ఆవిష్కరించగా పతాకం మొరాయించడంతో నిచ్చేన సహాయంతో సవరించారు.

అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టివేత

శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్‌లోని తాళ్లపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న అగ్గు సతీష్ అనే వ్యక్తిని మంగళవారం పట్టుకుని మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు శ్రీరాంపూర్ ఎస్సై రవిప్రసాద్ తెలిపారు. ఎలాంటి లైసెన్సులు లేకుండా అక్రమంగా ఐఎంఎఫ్‌ఎల్ బాటిళ్లు, 72 బీరు బాటిళ్లు, నాలుగు ఆఫీసర్ చాయిస్ లీటర్ బాటిళ్లు, 36 క్వాటర్ బాటిళ్లు, 28ఐబీ క్వాటర్ బాటిళ్లు, మూడు ఎంసీ క్వాటర్ బాటిళ్లు, 14 ఇతర కంపెనీల క్వాటర్ బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విషజ్వరంతో యువతి మృతి

బారెవాడలో విషజ్వరాలు

కన్నెపల్లి : మండల కేంద్రంలోని బారెవాడకు చెందిన తూగుంట అంజలి (18) అనే యువతి మంగళవారం విష జ్వరంతో మృతిచెందింది. వారం రోజులుగా జ్వరం రావడంతో తల్లిదండ్రులు మంచిర్యాల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఖర్చులు భరించలేక అంజలిని తల్లిదండ్రులు ఇంటికి తీసుకువచ్చారు. గమనించిన స్థానికులు మంగళవారం ఉదయం అధికారులు, గ్రామస్థులు 18వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం సాయంత్రం ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో మృతిచెందింది. గ్రామంలో మరికొందరు జ్వరాలతో బాధపడుతున్నారని వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.



అంజలి మృతదేహం

ఘనంగా ఫ్లాగ్‌మార్చ్

మంచిర్యాల క్రైం : స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పోలీసుల ఆద్వర్యంలో మంగళవారం ఫ్లాగ్‌మార్చ్ ను నిర్వహించారు. డీసీపీ జాన్‌వెస్లీ జెండాను ఊపి ఫ్లాగ్‌మార్చ్ ను ప్రారంభించారు. మంచిరాల ఐబీ చౌరస్తా నుంచి పరేడ్ గ్రౌండ్ వరకు పోలీసులు, కళాశాల విద్యార్థులు జాతీయ జెండాను చేతభూని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీఐలు సుధాకర్, అనీల్, ఎస్సైలు శ్రీనివాస్‌యాదవ్, చందర్, స్వామి, మహిళా ఎస్సై సుమన్ , ఏఎస్సైలు అంజన్న, భవాని, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

మంచిర్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 71 వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. దీంతో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

మంచిర్యాల టౌన్: మంచిర్యాల పట్టణంలోని గాంధీపార్కులో, ఐబీ చౌరస్తాలో జాతీయ జెండాను ఎమ్మెల్యే దివాకర్‌రావు ఎగురవేశారు. చేశారు. బీజేపీ ఆద్వర్యంలో అర్చన టెక్స్ చౌరస్తాలో ఆ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ గోనె శ్యాంసుందర్‌రావు, ఆర్టీసి బస్టాండ్ వద్ద ఆటోయూనియన్ అధ్యక్షుడు గాజుల ముకేష్‌గౌడ్, చున్నంబట్టిలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పడాల మాదవి, జమా మసీదులో ఇస్లాం మత పెద్దలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్డీఓ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల్లో ఎమ్మెల్యే దివాకర్ రావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సదానందం, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈఓ రవికాంత్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

దండేపల్లి: 71వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని దండేపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో దత్తుప్రసాద్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గోళ్ల మంజుల, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ తోట సంజీవ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో కుమార్‌యాదవ్, ఎమ్మార్సీలో ఎంఈవో రాజయ్య, సహకార సంఘం కార్యాలయాలలో చైర్మన్‌లు గడ్డం శ్రీనివాస్, తోట లక్ష్మయ్య, ఆరోగ్య కేంద్రంలలో డాక్టర్ కిరణ్మయి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండను మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో పాండురంగప్ప, మధర్‌గౌడ్, ఆదర్శ ప్రిన్సిపాల్ చైతన్య స్రవంతి, తాళ్ళపేట అటవీ రెంజ్‌లో ఎఫ్ఆర్‌వో దేవిదాస్, వసతి గృహంలో వార్డెన్‌లు రవీందర్, లక్ష్మణ్, కస్తూర్బా విద్యాలయంలో ఎస్‌వో మంజుల, విద్యుత్ ఉప కేంద్రంలో ఏఈ రాజన్న, ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

మంచిర్యాల క్రైం: మంచిర్యాల పట్టణం లోని డీసీపీ కార్యాలయంలో డీసీసీ జాన్‌వెస్లీ జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. కోర్టుల ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ నిజాముద్దీన్, ఐటీ కార్యాలయంలో ఐటీ శాఖ అధికారి అలోక్‌కుమార్ దీక్షిత్, జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో అటవీశాఖ అధికారి డీ ప్రభాకర్ ఫైర్ స్టేషన్‌లో లీడింగ్ ఫైర్‌మెన్ గట్టు జెండాను ఎగరవేశారు.


దండేపల్లిలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ గోళ్ల మంజుల, కోర్టు ఆవరణలో వందనం చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి, జన్నారంలో విద్యార్థుల ప్రదర్శన

● టీడీపీ ఆధ్వర్యంలో..

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బోడ జనార్ధన్ ఎన్టీఆర్ చౌక్ వద్ద జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గోపతిమల్లేష్, నాయకులు డాక్టర్ రఘునందన్ పచ్చ వెంకటేశ్వర్లు, కోటూరి కిరణ్, కొట్ట మధుకర్, చరణ్, నర్సయ్య, రాజ్‌కుమార్, తిరుపతి, గణేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● సీపీఐ ఆధ్వర్యంలో..

భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జాతీయ పథాకాన్ని జిల్లా సమితి సభ్యుడు జోగుల మల్లయ్య ఎగరవేశారు. కార్యక్రమంలో నాయకులు కారుకూరి నగేష్, బేకల దాసు, దేవి పోశన్న, చాడ మహేందర్‌రెడ్డి కుర్రం అంజి, మహిళ నాయకురాళ్లు నకనలక్ష్మి, కొప్పుల రాజు, చిలక రాంచందర్, రాజు, మోహన్ ఉన్నారు.

పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో స్వాత్రంత్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. న్యూడెమోక్రసీ, సీపీఎం కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు.

● లక్షెట్టిపేట మండలంలో..

లక్షెట్టి పేట: లక్షెట్టిపేట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఊత్కూర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే దివాకర్‌రావ్, అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆ సంఘం నాయకులు, పట్టణంలోని న్యాయస్థానంలో న్యాయమూర్తి జయరాంరెడ్డి, ఎంఆర్‌వో కార్యాలయంలో తాహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీపీ కార్యలయంలో ఎంపీపీ కట్ల చంద్రయ్య, పోలీస్‌స్టేషన్‌లో సీఐ ప్రతాప్, ఊత్కూర్ యూత్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మైతారం శ్రీనివాస్, గాంధీచౌక్ వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు బొప్పు సతీష్, పట్టణ అధ్యక్షుడు నరేశ్‌చంద్, కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, టీడీపీ అధ్యక్షుడు ఆరీఫ్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జేఏసీ నాయకులు, ఆవోపా ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లు, ఐక్యవ్యాపార సంఘం అధ్యక్షుడు మైలారం సుధాకర్, లక్షెట్టిపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ సుమతి, ఊత్కూర్ జీపీలో సర్పంచ్ రాజలింగయ్య, అన్ని ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.


జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే

● హాజీపూర్ మండలంలో..

మంచిర్యాల రూరల్ : హాజీపూర్ పీహెచ్‌సీలో, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బేర సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైద్యురాలు అర్చన, సర్పంచ్ సత్తమ్మ, సూపరింటెండెంట్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ముల్కల్ల, వేంపల్లి, రాపల్లి, కర్ణమామిడి, పెద్దంపేట, గడ్‌పూర్, పడ్తనపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు శంకరమ్మ, డేగ బాపు, యేసుమణి, స్వామిరెడ్డి, దుర్గం లక్ష్మి, కోవ రాజు, మంచిర్యాల ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ సాగి వెంకటేశ్వర్‌రావు, హాజీపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై తహసినోద్దీన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● జన్నారం మండలంలో..

జన్నారం: మండలంలో మంగళవారం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మనోహర్‌రావు జెండా ఎగరవేయగా, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రాజేశ్వరి సత్యం జెండా ఎగరవేశారు. ఏబీవీపీ ఆద్వర్యంలో మండలంలో విద్యార్థులు బైక్ ర్యాలీ నిర్వహిస్తూ జాతీయ జెండాతో పిరామిడ్ విన్యాసాలు నిర్వహించారు. మండలంలోని గ్రామ గ్రామాన బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయిని బ్రాహ్మన సేవా సంఘం ఆధ్వర్యంలో రాజన్న జెండా ఆవిష్కరించగా మండలంలోని కలమడుగు గ్రామంలో వివేకానంద పాఠశాల, మండల కేంద్రంలోని లిటిల్‌హాండ్స్ పాఠశాల, స్లేట్ పాఠశాలలో విద్యార్థుల నృత్యాలు అలరించాయి.

సీసీసీలో ఘనంగా కుంకుమార్చన

● నేడు దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపనలు

నస్పూర్: నస్పూర్ మండలంలోని సీసీసీ టౌన్‌షిప్ శ్రీ రామ భక్తాంజనేయ దేవాలయంలో మంగళవారం కుంకుమార్చాన కార్యక్రమం ఘనంగా జరిగింది. దేవాలయంలో మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఉదయం 10.30 గంటలకు మహిళలచే పూజ కార్యక్రమాలను ప్రారంభించారు. బుధవారం రోజున ధ్వజస్థంభ ప్రతిష్టాపన, శ్రీ దుర్గ మాత, శ్రీ నాగ దేవత విగ్రహా ప్రతిష్టాపన, ముఖద్వారా కలశ స్థాపన మహోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 8.30గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు మంగళ వాద్య వేద స్వస్తి వచనములచే విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, నడగ్రహ సహిత స్థాపిత దేవత హవనము హారతి, మంత్రపుష్పం చతుర్వేద సేవలు వేదపండితుల మంత్రోత్సవాలు నిర్వహించారు.

కుంకుమార్చన కార్యక్రమానికి మహి ళలు భారీగా తరలివచ్చి పూజను నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. శ్రీ రామ భక్తాంజనేయ దేవాలయం ప్రధాన పూజారులు మహేశ్ శర్మ, ఆనంద్ శర్మ, మనోహర్ శర్మలు కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు సంపత్‌కుమార్, రాంరెడ్డి, గోపాల్‌రావు, భూపతి శ్రీనివాస్, సూర్య ప్రకాష్, నల్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

లక్షెట్టి పేట: లక్షెట్టిపేట మండలం ఊత్కూర్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే దివాకర్‌రావ్ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్‌రావ్ సమక్షం లో టీఆర్ఎస్ నాయకులు కేక్‌ని కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ అధ్యక్షులు కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎపీపీ కట్ల చంద్రయ్య, జడ్‌పీటీసీ చుంచు చిన్నయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంచిర్యాల టౌన్ : ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు జన్మదిన వేడుకలను మంగళవారం మంచిర్యాలలో ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మామిడిశెట్టి వసుంధర, తదితరులు ఎమ్మెల్యేకు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. టీఆర్ఎస్ నాయకుడు సుదమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. టీఆర్ఎస్ పట్టణ యువజన అధ్యక్షుడు గడప రాకేష్ రక్తదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే తనయుడు విజిత్ స్థానిక ప్రభుత్వ ఏరియాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

నస్పూర్: ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు జన్మదిన వేడుకలను స్థానిక నాయకులు మంగళవారం నస్పూర్ మండలం సీసీసీ శ్రీసాయి ఆనాథ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నస్పూర్ సర్పంచ్ వేల్పుల రాజేశ్, గ్రామ కమిటీ అద్యక్షుడు సంపత్‌కుమార్, ఎంపీటీసీ హైమద్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు స్వీట్ తినిపిస్తున్న మున్సిపల్ చైర్మన్

దండేపల్లి: ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు జన్మదినం పురస్కరించుకుని దండేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంగళవారం వేడుకలను మండల ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కన్నెపల్లి గ్రామంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. వెల్గనూర్‌లో టీఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షుడు మెంగని సత్తయ్య పేద విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులను అందజేశారు.

● రక్తదాన శిబిరం..

శ్రీరాంపూర్: ఎమ్మెల్యే దివాకర్‌రావు జన్మదినం సందర్భంగా శ్రీరాంపూర్‌లో మంగళవారం టీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రవీందర్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తనయుడు విజిత్‌రావు, టీబీజీకేఎస్ కేంద్ర కమిటి నాయకులు సురేందర్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డిలు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు మంద మల్లారెడ్డి, వీరభద్రయ్య, టీఆర్ఎస్ నాయకులు చిలుముల రాయమల్లు, శివారెడ్డి, బండి తిరుపతి, ఏఎంసీ వైస్‌చైర్మన్ వంగ తిరుపతి, పెట్టెం నరేష్, మల్యాల రవి, గుంట జగ్గయ్య, నస్పూర్ సర్పంచ్ వేల్పుల రాజేష్, జనార్దన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోతె కనకయ్య, ఎంపీటీసీ హైమద్, బండారి సుధాకర్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం పాల్గొన్నారు.

● టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో..

మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు జన్మదిన వేడుకలను టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సాయి అంధుల పాఠశాలలో కేక్ కట్ చేశారు. భరత్, ఏఎంసీ వైస్‌చైర్మన్ వంగ తిరుపతి, టీబీజీకేఎస్ నాయకులు ఏనుగు రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, వీరభద్రయ్య, సర్పంచ్ రాజేంద్రపాణి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
చెన్నూర్
5
● మంచిర్యాల । బుధవారం 16 ఆగస్టు 2017
చెన్నూర్ ● జైపూర్ ● భీమారం ● కోటపల్లి ● మందమర్రి

లక్ష్మీదేవి ఆలయంలో హోమానికి విప్ హాజరు

భీమారం: భీమారం మండల కేంద్రంలో తెనుగు వాడలో నూతనంగా నిర్మించిన లక్ష్మీదేవి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన కోసం హోమం నిర్వహించారు. ఈ హోమ యజ్ఞానికి ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు హాజరయ్యారు. నేడు లక్ష్మీదేవి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించడం జరుగుతుందని ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాజ్‌కుమార్, జిల్లా సీనియర్ నాయకులు చేకుర్తి సత్యనారాయణరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల శ్రీకాంత్‌గౌడ్, మధూకర్‌రెడ్డి, దేవదాస్, తదితరులు హాజరయ్యారు.

జనగణమన...

● ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

● వాడవాడనా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

● పలు పాఠశాలల్లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

చెన్నూర్: చెన్నూర్ మండల, పట్టణ కేంద్రంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ క్రిష్ణ, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ మైదం కళావతి, తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ దిలీప్‌కుమార్, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎఈఓ రాధాక్రిష్ణమూర్తి, ఐసీడీఎస్ కార్యలయం ఎదుట సీడీపీఓ మనోరమ, చెన్నూర్ మున్సిఫ్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ఉదయ్‌కుమార్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జుల్ఫకర్ ఆహ్మద్, పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటరమణ, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి సత్యనారాయణ, అంగ్రాజుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు రాధికరాణి, మండలం పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల, ఆవరణలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్‌లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట సర్పంచులు, టీడీపీ కార్యాలయ ఆవరణలో నియోజక వర్గ నాయకులు సంజయ్‌కుమార్, కొత్త బస్టాండ్ ప్రాంతంలో బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌లు, సీపీఐ కార్యాలయాల ఆవరణలో నాయకులు కలవేని శంకర్, పాత బస్టాండ్ ప్రాంతంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మందమర్రి మండలంలో...

మందమర్రి రూరల్: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బొలిశెట్టి కనకయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, సూపరింటెం డెంట్ బాలకిషన్, ఏపీఓ రజియ, ఏపీఎం రాజ్‌కుమార్, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అదే విధంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇంతియాజ్ అహ్మద్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ సుజాత, ఎంఈఓ కార్యాలయంలో జాడి పోశయ్య, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ గణేష్, ప్రభుత్వ కళాశాల్లో ప్రిన్సిపాల్ కనకయ్య జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ గోపాల్ జెండాను ఆవిష్కరించారు. పాత బస్టాండ్‌లోని బీజేపీ నాయకులు జెండాను ఆవిష్కరించారు.

కోటపల్లిలో...

కోటపల్లి: కోటపల్లి మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ రమేష్ బాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోడెం జయలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మధుసూదన్, ఎంఆర్‌సీలో ఎంఈఓ జగన్, బ్యాంకులో ఫీల్డ్ అధికారి అనీల్, గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ కొట్టెసత్తమ్మ, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ రమేష్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో చైర్మన్ బాపురెడ్డిలు జెండాను ఎగరవేశారు గిరిజన ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా, ఉన్నత, ప్రాథమిక, ఉషోదయ పాఠశాలల్లో హెచ్ఎంఎలు సూర్యదాస్, వసంత, వెంకటేశ్వర్, తిరుపతిరెడ్డి, ఉమారాణీలు, తెలంగాణ చౌక్‌లో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైస ప్రభాకర్, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ వెంకటేశ్వర్లు పతాకావిష్కరణ చేశారు. ఈ వేడుకల్లో జడ్పీటీసీ ఎలాది సమ్మయ్య, ఎస్సై వెంకన్న, ఈఓపీఆర్‌డీ రవీంద్రనాథ్, మండల కోఆప్షన్ సభ్యుడు అబుఖాన్, టీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ శశిపాల్‌రెడ్డి, నాయకులు గట్టాగౌడ్, కొట్టె నారాయణ, మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.



కోటపల్లి మోడల్ స్కూల్‌లో జెండా వందనం చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



చెన్నూర్‌లో జెండా అవిష్కరిస్తున్న ఎంపీపీ

భీమారంలో...

భీమారం: భీమారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కులసంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహిం చారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణకు తహసీల్దార్ భూమేశ్వర్‌తో పాటు ఎంపీపీ మెండ హేమలత, సర్పంచ్ శంకరమ్మ, చేకుర్తి సత్యనారాయణరెడ్డి, కార్యా లయ సిబ్బంది పాల్గొన్నారు.

జైపూర్‌లో...

జైపూర్: మండల పరిధిలో స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలు మంగళ వారం ఘనంగా జరుపుక ున్నారు. ప్రభుత్వ, ప్రైవే టు, స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల వారు జాతీయ జెండాను ఎగుర వేసి గౌరవ వందనం సమ ర్పించారు. మండల కేంద్రంలో గల రెవెన్యూ కార్యాలయం ఎదుట స్థానిక తహసీల్దార్ జ్యోతి, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ మెండె హేమలత, విద్యా వనరుల కేంద్రం ఎదుటన ఇన్‌చార్జి ఎంఈఓ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. అదే విధంగా టీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్‌చార్జి చేకుర్తి సత్య నారాయణ రెడ్డి మండల కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మందమర్రిలో...

మందమర్రి: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పట్టణంలో అన్నివర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గంగాధర్, పోలీసు స్టేషన్‌లో సీఐ రాంచందర్‌రావు, ప్రభుత్వాసుపత్రిలో ప్రభుత్వ వైద్యులు, విద్యుత్ కార్యాలయంలో విద్యుత్‌శాఖ అధికారులు మువ్వన్నెల జెండాలు ఎగరేశారు.

రామకృష్ణాపూర్‌లో...

రామకృష్ణాపూర్: కోల్‌బెల్ట్ ప్రాంతమైన రామకృష్ణాపూర్ పట్టణంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై ప్రేమ్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ జాడీ శ్రీనివాస్ జెండా ఎగురవేశారు.స్థానిక టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాండ్ల సమ్మయ్య జాతీయ జెండా ఎగుర వేశారు. అదే విధంగా మందమర్రి జడ్పీటీసి కంబగోని సుదర్శన్ గౌడ్ బీజోన్ ఏరియాలో జెండా ఎగురవేశారు.



జైపూర్‌లో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ జ్యోతి



కోటపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

పాఠశాల టాపర్లకు నగదు పారితోషికం

చెన్నూర్: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో పాఠశాల టాపర్‌లుగా నిలచిన ఇరువురు విద్యార్థులకు మంగళవారం సేజ్ పాఠశాల కరస్పాండెంట్ పులి కిషోర్ నగతు పారితోషికాన్ని అందించారు. పాఠశాలలో టాపర్‌లుగా మార్కులు సాధించిన డి అక్షిత, ఆర్ నరేష్‌లకు రూ. 5 వేల నగదును అందించారు. 19 సంవత్సరాలుగా తన తండ్రి పులి ప్రభాకర్‌రావు జ్ఞాపకర్థాం ఈ నగదు పారితోషికాన్ని విద్యార్థులకు అందిస్తున్నట్లు కిషోర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్‌కుమార్, విశ్రాంత పీఈటీ రామయ్య, ఉపాధ్యాయులు గోపాల్ రావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్యకారుల కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ

భీమారం: భీమారం మండల కేంద్రంలో మత్స్యకారులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు విప్ నల్లాల ఓదెలు భూమి పూజ చేసి మట్టితవ్వి పనులను ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధితులకు చెక్కు పంపిణీ చేశారు. భీమారం మండల కేంద్రానికి చెందిన టీ. మధూకర్ పాముకాటుకు గురికాగ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 60వేలు, కిష్టంపేటకు చెందిన బీ. వెంకటస్వామికి రూ. 24వేల చెక్కు అందించారు. ఈ కార్యక్రమానికి విప్‌తో పాటు జడ్పీటీసీ రాజ్‌కుమార్ నాయక్, జిల్లా నాయకులు చేకుర్తిర సత్యనారాయణరెడ్డి, వేముల శ్రీకాంత్‌గౌడ్, రెక్కుల మధూకర్‌రెడ్డి, అనపర్తి దేవదాస్, మరియు కార్యకర్తలు హాజరయ్యారు.



భూమి పూజ చేస్తున్న విప్ నల్లాల ఓదెలు

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

జైపూర్: మండల పరిధి ఇందారం పంచాయతీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని ఎర్త్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా టై, బెల్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వేధిక మీదుగా స్థానిక సర్పంచ్ జక్కుల వెంకటేశం చేతుల మీదుగా స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ముద్రబోయిన రాజు విద్యార్థులకు అందజేశారు.

కోటపల్లిలో సామగ్రి పంపిణీ

కోటపల్లి: స్వాంతంత్ర్య దినోత్సవ సంబరాలను పురస్కరించుకొని మంగళవారం కోటపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ అఫీసర్ అనీల్ విద్యార్థులకు విద్య, సామగ్రి పంపిణీ చేశారు. 60 మంది నిరుపేద విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, తదితర సామగ్రి అందించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని, సమాజాభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, గ్రామస్థులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

విలేకరుల ఫోన్ నంబర్లు

బెల్లంపల్లి	9985402901	కాసిపేట	9550355123
బెల్లంపల్లి టౌన్	9949253601	కన్నెపల్లి	9951914139
బెల్లంపల్లి రూరల్	8106018543	నెన్నెల	9908152456
తాండూర్	8125895922	వేమనపల్లి	9603485580
భీమిని	9441139527		

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



నెన్నెలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



బెల్లంపల్లిలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



కన్నెపల్లిలో జెండా వందనం చేస్తున్న అధికారులు

నెన్నెల: మండల వ్యాప్తంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా జాతీయ పతాకాలను ఎగురవేసి భరతమాతకు వందనం పలికారు. మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ఎంపీపీ గడ్డం కల్యాణి, జడ్పీటీసీ కొడిపె భారతి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రాహీం, ఎంపీడీవో రాధాకృష్ణ, నాయకులు భీమాగౌడ్, కొడిపె శంకర్ పాల్గొన్నారు. ఎంపీపీ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రేంజి కార్యాలయంలో అటవీక్షేత్రాధికారి అప్పల కొండ, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై రామన్న, పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఝాన్సీరాణి ముువ్వన్నెల జెండా ఎగురవేశారు. ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్ ఇందూరి రమేష్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అస్మా, పశువైద్యశాలలో డాక్టర్ దిలీప్, ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీధర్‌స్వామిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగతి రాంచందర్, జాగృతి యువత జిల్లా అధ్యక్షుడు బొమ్మెన హరీష్‌గౌడ్, జేఏసీ చైర్మన్ టి. రణవీర్‌సింగ్‌లు వారివారి కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాలు ఎగురవేశారు.

కన్నెపల్లిలో...

కన్నెపల్లి: కన్నెపల్లి మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ విజయానంద్, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై లక్ష్మణ్‌లు జెండాను ఎగరవేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణలో రెబ్బెనలో సర్పంచ్ రేణుకా, భ్యాగలక్ష్మి, కన్నెపల్లి సత్తమ్మ, జజ్జరవెల్లిలో నారాయణలు, వీరాపూర్‌లో అశోక్‌గౌడ్, జన్కాపూర్‌లో మంచెర్ల లక్ష్మి, నాయికిన్‌పేటలో పొడేటి అశోక్ జెండాను ఎగరవేశారు.

భీమినిలో...

భీమిని: మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ గడం మహేశ్వర్ గౌడ్, పీఏసీఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు కర్రె శంకర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి, పశువైద్యశాలల్లో వైద్యులు హారిక, సందీప్, పీహెచ్‌సీలో వైద్యుడు అనీష్, ఐకేపీ కార్యాలయంలో ఏపీయం కోనయ్య, ఎంఆర్‌సీలో మండల విద్యాధికారి మహేశ్వర్ రెడ్డి, కస్తూర్బా పాఠశాలలో ప్రత్యేకాధికారి దుద్దిళ్ల కల్పన, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యాలయాలల్లో సర్పంచులు త్రివర్ణ పతాకాన్ని ఆవిషరించారు.

బెల్లంపల్లిలో...

బెల్లంపల్లి టౌన్: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం బ్లెలంపల్లిలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సునితారాణి, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ సతీష్, 1వ టౌన్ ఇన్‌స్పెక్టర్, రెండవ టౌన్ ఇన్‌స్పెక్టర్ సురేష్, బెల్లంపల్లి రూరల్ సీఐ కార్యాలయంలో సీఐ ప్రవీణ్‌కుమార్, బెల్లంపల్లి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆర్‌ఐ సుందర్‌రావు, టీడీపీ కార్యాలయంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పాటి సుబద్ర, కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, టీపీసీసీ కార్యదర్శి మత్తమారి సూరిబాపు, టీబీజీకేస్ కార్యాలయంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఏరియా కార్యదర్శి నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ చిలువేరు నర్సింగం, సీడీపీఓ కార్యాలయంలో వాసాల సిందూరాణి, వ్యవసాయ శాఖ ఏడీ కార్యాలయంలో శ్రీనాథ్‌రెడ్డి, ఏఓ రజిత, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మోహన్, సీపీఐ కార్యాలయంలో సీపీఐ జాతీయ కౌన్సిలర్ సభ్యులు గుండా మల్లేష్, పట్టణ కార్యదర్శి మంథెన మల్లేష్, రమేష్, బీజేపీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్‌లో పార్టీ పట్టణ అధ్యక్షుడు కేవరెడ్డి, నాయకులు గోవర్ధన్, కన్వీనర్ రమేశ్‌లు జెండాను ఆవిష్కరించారు. టీబీజీకెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిన్నయ్య, టీబీజీకే ఎస్ కార్యదర్శి కళారి నర్సయ్య, శాంతిఖని బొగ్గుగనిలో ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లు, మేనేజర్ జాతీ జెండాలను ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ సతీష్, సీడీపీఓ వాసాల సిందూరాణి, డీవైజీఎం కార్యాలయంలో సీతారామరావు, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్, డీఈ కార్యాలయంలో డీఈ, శ్రీకాంత్ ఏడీ కార్యాలయంలో ఏడీ శ్రీనివాస్, టౌన్ ఏఈ కార్యాలయంలో ఏఈ మిట్టపల్లి మల్లయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కే సురేష్‌లు జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

తాండూర్‌లో...

తాండూర్: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాసాడి శ్రీదేవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామచంద్రయ్య, తాండూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కొత్తపల్లి రవి, మాదారం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై సాగర్, ఐబీ చౌరస్తాలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ గట్టు మురళీధర్ రావు, పీహెచ్‌సీలో వైద్యులు సంజీవ్, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏఈఓ శంకర్, ఎంమ్మార్సీలో ఎంఈఓ వాసాల ప్రభాకర్, ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, జెడ్పీటీసీ మంగపతి సురేష్ బాబు, తాండూర్ సర్పంచ్ పిట్ట పరమేశ్వరి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహేందర్ రావు, ఎంపీటీసీ సిరంగి శంకర్, కొత్తపల్లి సర్పంచ్ నరేష్, ఈఓపీఆర్‌డీ సువార్త, తదితరులు పాల్గొన్నారు.

కాసిపేటలో...

కాసిపేట: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ, కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శంకరమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కవిత, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో దామోదర్, కాసిపేట, దేవాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైలు సతీష్, శ్రీకాంత్‌లు ఓరియంట్ కంపెనీ అధ్యక్షుడు ఎస్‌కే పాండే, సింగరేణి గని ఆవరణలో మేనేజర్ సైదులుతోపాటు అన్ని పాఠశాలల ఆవరణలో ఉపాధ్యాయులు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్‌హై, జడ్పీటీసీ రౌతు సత్తయ్య, మండల ఉపాధ్యక్షుడు బల్రాం, సింగిల్ విండోచైర్మన్ వంశికృష్ణరావు, ఎంపీటీసీలు, సర్పంచులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



భీమినిలో జెండా వందనం చేస్తున్న వైస్ ఎంపీపీ మహేశ్ గౌడ్, అధికారులు



కన్నెపల్లిలో ప్రముఖుల వేషధారణలో విద్యార్థులు

గొల్లపల్లిలో వైద్య శిబిరం

నెన్నెల: జ్వరాలు సోకిన గొల్లపల్లి గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. జ్వర లక్షణాలు ఉన్న వారి నుంచి రక్త నమూనాలు సేకరించారు. పరిసరాల శుభ్రత పాటించాలని, కాచివడబోసిన నీరు తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటరమణ, మెర్సీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ సత్యనారాయణ గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందిచాలని వైద్య సిబ్బందిని కోరారు. ఆయన వెంట ఆర్‌ఐ గోవింద్, వీఆర్వో కరుణాకర్ ఉన్నారు.

ఉత్తమ రైతులకు సన్మానం

నెన్నెల: వరి, పత్తి పంటల్లో అధిక దిగుబడి సాధిస్తున్న రైతులను గుర్తించి వారిని మంగళవారం నెన్నెల మండల కేంద్రంలో సన్మానించారు. యూపీఎల్ సంస్థ ఆధ్వర్యంలో ఐ సల్యూట్ మై ఫార్మర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అయిదుగురు ఉత్తమ రైతులను గుర్తించి వారికి ఎంపీపీ గడ్డం కల్యాణి, జడ్పీటీసీ కొడిపె భారతి, తహసీల్దార్ సత్యనారాయణ, మండల కోఆప్షన్‌సభ్యులు ఎండీ ఇబ్రాహీం చేతుల మీదుగ ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా క్రిమిసంహారక మందుల వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అధిక దిగుబడులు సాధించడానికి చేపట్టవల్సిన సంరక్షణ చర్యల గురించి యూపీఎల్ సంస్థ టెరిటొరి మేనేజర్ బి. గంగారెడ్డి వివరించారు. రైతులకు సేఫ్టీకిట్లు ఉచితంగా అందజేశారు. రైతుల ప్రాధాన్యతపై హైస్కూల్ పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ పుల్లూరి సంతోష్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ ఇందూరి రమేష్ నాయకులు భీమాగౌడ్, నెన్నెల సర్పంచ్ అస్మా, ఎంఈవో శ్రీధర్‌స్వామి రైతులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న యువతికి ఆర్థిక సహాయం

కన్నెపల్లి: మండల కేంద్రంలోని దుగుట రామయ్య కూతురు అంజలి(18) 15 రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతోంది. ఆసుపత్రికి తీసుకెళ్లలేని ఆర్థిక పరిస్థితిలో తల్లిదండ్రులు ఉండటంతో గమనించిన గ్రామస్థులు, అధికారులు కలిసి రూ.18వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్, కరీంనగర్ లాంటి మంచి దావఖానాలకు తీసుకెళ్లాలని బాలిక తండ్రికి సూచించారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో రెవెన్యూ అధికారులు, పోలీస్‌లు, గ్రామస్థులు ఉన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బంగారు తెలంగాణకు సహకరించాలి

● మండలి చైర్మన్ స్వామిగౌడ్



ఆసిఫాబాద్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మండలి చైర్మన్ స్వామిగౌడ్

ఆసిఫాబాద్‌రూరల్: బంగారు తెలంగాణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. రూర్బన్ పథకం కింద రూ. 50 లక్షలతో నిర్మించనున్న ఉద్యానవనం, రూ. 50 లక్షలతో నిర్మించనున్న డివైడర్లు, రూ. కోటితో నిర్మించనున్న రోడ్డు వెడల్పు, రూ. 40 లక్షలతో నిర్మించనున్న సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులకు శంకుస్థాపన, జూబ్లీ మార్కెట్‌లో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా ఏర్పడిన కుమరం భీం జిల్లాలో దశల వారిగా అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తనను ఎంతో ఆకట్టుకున్నట్లు ఆయన పెర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ చంపాలాల్, ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యే కోవలక్ష్మి, సర్పంచ్ మర్సుకోల సరస్వతి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంధం శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ ఆలీబీన్‌అహ్మద్, జడ్పీటీసీ ఆరిగెల నాగేశ్వర్‌రావు, పీఆర్ఈఈ వెంకట్‌రావు, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల శ్రేయస్సే కాంగ్రెస్ ధ్యేయం'



కాంగ్రెస్‌లో చేరిన ఓసీపీ కార్మికులకు పార్టీ కండువాను కప్పుతున్న ఆత్రం సక్కు

ఆసిఫాబాద్: కార్మికుల శ్రేయస్సే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్రం సక్కు అన్నారు. మంగళవారం ఓసీపీలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ డ్రైవర్లు, ఆపరేటర్లు సుమారు 200 మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి అక్రమాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని, పోలీసుల రాజ్యం కొనసాగుతోందన్నారు. ప్రభుత్వం మెనిఫెస్టోలో పెట్టిన హామీలను విస్మరించిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని అన్నారు. మిషన్ భగీరథలో ప్రజల సొమ్మును దుర్వినియోగం అవుతుందన్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం ఓసీపీ డ్రైవర్ల యూనియన్ గౌరవ అధ్యక్షుడు, డీసీసీ ప్రధాన కార్యదర్శి విశ్వప్రసాద్ రావు మాట్లాడుతూ ఓసీపీలో జరుగుతున్న కుట్రలు, అన్యాయాలపై కార్మికుల పక్షాన పోరాడి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఈ సందర్భంగా కార్మికులు ఆత్రం సక్కు, విశ్వప్రసాద్‌రావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలేష్‌గౌడ్‌లను పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు చిట్ల నారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వసంత్‌రావు, యువజన సంఘం అధ్యక్షుడు శైలేందర్, సర్పంచ్ పోచయ్య, దత్తు, నాయకులు మంగ, ఎథె శ్యాం, అసాద్, తన్ను, డ్రైవర్స్ సంఘం నాయకులు గోవింద్, గందె నాగయ్య, చోటాన్, కార్మికులు పాల్గొన్నారు.

'దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి'



దివ్యాంగులతో మాట్లాడుతున్న కలెక్టర్

మంచిర్యాల క్రైం : దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. మంగళవారం పాత గర్మిళ్లలోని తెలంగాణ దివ్యాంగుల మానసిక పునరావాస కేంద్రాన్ని తల్లిదండ్రులతో కలిసి సందర్శించి వారికి పండ్లు, స్నాక్స్ అందజేశారు. జిల్లా యంత్రాంగం తరుపున తప్పనిసరిగా మౌలిక సదుపాయకల్పనకు కృషి చేసామన్నారు. వీరికి సన్నబియ్యం, నివసించేందుకు భవనాన్ని పరిశీలిస్తామని అన్నారు. మానసిక వికలాంగులకు విద్య నేర్పించేందుకు టీచర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడి ఏర్పాటు చేస్తానని తెలిపారు.

పోలీస్ స్టేషన్ అంటే ప్రజలకు భయం పోవాలి

● సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్ ● రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

గోదావరిఖని: పోలీసులు ప్రజలతో మమేకం కావడమే లక్ష్యమని, పోలీస్ స్టేషన్ అంటే ప్రజలకు భయం పోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ పిలుపునిచ్చారు. మంగళవారం పోలీస్ కమిషరేట్‌లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్ ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ రామగుండం కమిషరేట్ ఏర్పడిన తరువాత పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టాయని, పోలీసింగ్‌ను పటిష్ఠపరిచి శాంతి భద్రతల విషయంలో రాజీపడడం లేదన్నారు. జన మైత్రి పోలీస్‌తో గ్రామస్థాయిలో ఏమి జరుగుతుందన్న విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామన్నారు. పునర్జన్మ, పునరావాస కార్యక్రమాలతో మానసికంగా రోడ్ల వెంట తిరిగే వారికి ఆధరించి మామూలు స్థితికి స్థితికి తీసుకువస్తున్నామని తెలిపారు. మహిళలు, యువతుల రక్షణ కోసం షీటీమ్ ఏర్పాటు చేసి నిరంతరం గస్తీని పెంచుతున్నామని, హైదరాబాద్ తరహా పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఇప్పటికే కొంత మందికి శిక్షణ కూడా ఇచ్చినట్టు, రెండు జిల్లాల్లో పది మోడల్ పోలీస్ స్టేషన్లు ఎంపిక చేసి వాటిలో ఈ విధానాన్ని అమలు చేయనున్నట్టు చెప్పారు. 5ఎస్ విధానం వల్ల పోలీస్ స్టేషన్‌లలో పరిశుభ్రతతో పాటు నిరంతరం సిబ్బంది ఉండి, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. పోలీస్ సిబ్బంది ఎప్పుడూ విధి నిర్వహణలో బిజీగా ఉంటారని, వారు కుటుంబ సభ్యులతో గడపడానికి పుట్టిన రోజు, పెళ్లి రోజున వారికి సెలవును మంజూరు చేస్తున్నట్టు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు మెగా హెల్త్ క్యాంపులు, యోగా కేంద్రాల ను ఏర్పాటు చేశామని, పోలీస్ సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తోందన్నారు. ఈ వేడుకల్లో అడిషనల్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ విజయసారధి, వన్‌టౌన్ సీఐ జగ్గి కృష్ణ, రామగుండం సీఐ వాసుదేవరావు పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్

● ఉత్తమ పోలీసులకు ప్రశంసాపత్రాలు..

విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసులకు రామగుండం కమిషనర్ విక్రమ్‌జీత్‌దుగ్గల్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో అడిషనల్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఎస్‌బీ ఇన్ స్పెక్టర్ విజయసారధి, వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ, టుటౌన్ సీఐ చల్లా దేవారెడ్డి, రామగుండం సీఐ వాసుదేవరావు, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సీఐ ఎడ్ల మహేష్, మంథని సీఐ నటేష్, వన్‌టౌన్ ఎస్ఐలు మహేందర్, దేవయ్య, శ్రీనివాస్‌రావు, రమేష్‌బాబు, సీ హెచ్ రాజమొగిలి, డీ రాజిరెడ్డి, రవి ప్రసాద్, శ్రీనివాస్, సమ్మయ్య, జీవన్, ఆర్ఎస్ఐలు అంజన్న, శ్రీనివాస్, పీఆర్ఓ ప్రవీణ్, అరుణ ఉన్నారు.

'మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలి'

మందమర్రి: మొక్కల పెంపకానికి ప్రతీ ఒక్కరు ప్రాధాన్యతివ్వాలని మందమర్రి ఏరియా జీఎం రాఘవులు పేర్కొన్నారు. మంగళవారంస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేకే1 బంగ్లాస్‌ఏరియా, ఎల్లందు క్లబ్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో లక్షలాది మొక్కల పెంపకం చేపడుతున్నామని పేర్కొన్నారు. హరితతెలంగాణే లక్ష్యంగా అందరూ మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం వెంకటేశ్వర్లు, కేకేఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ రామ్మూర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సింగరేణిలో నూతనంగా 25 బొగ్గు బావులు

● సీఎండీ శ్రీధర్


స్వచ్ఛ పక్షోత్సవాల్లో మాట్లాడుతున్న సీఎండీ శ్రీధర్

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: రానున్న పది సంవత్సరాల్లో సింగరేణిలో నూతనంగా 25 బొగ్గు గనులు రానున్నాయని, స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అన్ని ఏరియాలకు పంపించిన సందేశంలో సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ పేర్కొన్నారు. నిర్దేశిత 660 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలంటే ప్రతీ రోజు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలని, అదే విధంగా అందుకు సమానంగా బొగ్గు రవాణా కూడా జరగాలని ఆయన పేర్కొన్నారు. సింగరేణి హెడ్ ఆఫీస్‌లో జరిగిన ఉత్సవంలో సీఎండీ ఎన్ శ్రీధర్ ఉత్తమ అధికారులను, కార్మికులను ఘనంగా సన్మానించారు. ఇదే సందర్భంగా కేంద్ర బొగ్గు శాఖ ఆదేశం మేరకు సింగరేణిలో కూడా స్వచ్ఛ్ పక్వాడ పక్షోత్సవాలను ప్రారంభించారు. అన్ని ఏరియాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. రోడ్డు శుభ్రత లాంటి కార్యక్రమంలోనూ సీఎండీ పాల్గొన్నారు. సింగరేణి వ్యాప్తంగా అధికారులు, కార్మికులు కలిసి పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

సింగరేణి డైరెక్టర్‌లు జే పవిత్రన్‌కుమార్, బీ బాస్కర్‌రావు, ఎస్ చంద్రశేఖర్, ఎస్ శంకర్, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, కనకరాజు, జీఎం పర్సనల్ ఆనందరావు, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. మొత్తం సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో అత్యంత ఘనంగా జనరల్ మేనేజర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛ్ పక్వాడ కార్యక్రమం జరిగిందని సింగరేణి యాజమాన్యం ఇక్కడ విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో పేర్కొంది.

శ్రీరాంపూర్‌లో స్వచ్ఛ్ పక్వాడ

● పాల్గొన్న జీఎం సుభాని

శ్రీరాంపూర్: స్వచ్ఛ్‌పక్వాడ కార్యక్రమాన్ని శ్రీరాంపూర్‌లో మంగళవారం జీఎం సుభాని ప్రారంభించారు. జీఎం కార్యాలయం పరిసర ప్రాంతాల్లో జీఎం స్వయంగా అధికారులతో కలిసి చెత్తచెదారాన్ని తొలగించారు. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో అమలవుతున్న స్వచ్ఛ్ పక్వాడను పబ్లిక్ రంగ సంస్థ సింగరేణిలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా జీఎం సుభాని మాట్లాడుతూ బుధవారం నుంచి 19వరకు శ్రీరాంపూర్‌లోని అన్ని కాలనీలు, డిస్పెన్సరీలు, విద్యాసంస్థలు, కార్యాలయాలు, గనుల వద్ద స్వచ్ఛ్‌పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శ్రీరాంపూర్‌ను పచ్చటి పట్టణంగా తీర్చిదిద్దడమే కాకుండా స్వచ్ఛమైన, పరిశుభ్రమైన ఏరియాగా రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, ఏజెంట్లు రాజేశ్వర్‌రెడ్డి, జాన్‌ఆనంద్, ఓసీపీ అధికారి కవీంద్ర, పర్యావరణ అధికారి వైకుంఠం, ఫారెస్టు అధికారి చంద్రమణి, సెక్యూరిటీ అధికారి షఫీ తదితరులు పాల్గొన్నారు.


చెత్తను తొలగిస్తున్న జీఎం సుభాని

గనుల్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని సింగరేణి గనులు, విభాగాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్కె-5 గ్రూప్ ఆఫ్ మైన్స్ కార్యాలయంలో ఏజెంట్ మధుసూదన్, ఆర్కె-7 గ్రూప్ మైన్స్ కార్యాలయంలో ఏజెంట్ జాన్‌ఆనంద్, ఎస్సార్పీ-3 కార్యాలయంలో ఏజెంట్ విజయభాస్కర్‌రెడ్డి, ఐకే ప్రాజెక్టు అధికారి రాజేశ్వర్‌రెడ్డి, ఎస్సార్పీ ఓసీపీ అధికారి రవీంద్ర త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా గనుల్లో మేనేజర్లు రమేష్, వెంకటరమణ, రాజేందర్, జాఫర్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. టీబీజీకేఎస్ కార్యాలయంలో ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కేంద్ర కమిటీ ప్రతినిధులు ఏనుగు రవీందర్‌రెడ్డి, బంటు సారయ్య, మల్లారెడ్డి, కోటిలింగం, రాఘవరెడ్డి, వీరభద్రయ్య, సంజీవరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎస్‌సీఎంఎల్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు అన్నయ్య, కేంద్ర ఉపాధ్యక్షుడు జనార్దన్, యుగేందర్ యూనియన్ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. శ్రీరాంపూర్‌లోని కృష్ణకాలనీ, తాళ్ళపల్లిలో ఎంపీటీసీ బండారి సుధాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు బాపురావు, కేంద్ర కమిటీ నాయకులు కోండ్ర లింగయ్య, శంకర్‌రావు త్రివర్ణ పతాకాలు ఎగురవేశారు. ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శులు కిషన్‌రావు, ల్యాగల శ్రీనివాస్, బాజీసైదా కృష్ణకాలనీ, శ్రీరాంపూర్ కాలనీల్లో, గనుల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. శ్రీరాంపూర్ సీఐ నారాయణనాయక్, ఎస్సై రవిప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. టీడీపీ జిల్లా నాయకులు తలారి రాజు, బ్రహ్మచారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కలవేన శంకర్, జోగుల మల్లయ్య, ముస్కె సమ్మయ్య వివిధ కాలనీల్లో జెండాలు ఎగురవేశారు. టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గొట్టం తిరుపతిరెడ్డి, వేల్పుల రవీందర్, పంబాల ఎర్రయ్య, సర్పంచ్ రాజేంద్రపాణి, ఐత శంకర్‌లు జాతీయ పతాకాలను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

● ఉత్పత్తి, సంక్షేమంలో అగ్రగామి..

శ్రీరాంపూర్: సింగరేణిలో అతి పెద్ద ఏరియా శ్రీరాంపూర్‌లో కార్మికులు భూగర్భ గనుల్లో ఉత్పత్తి లక్ష్యాలను అధికమిస్తూ సంక్షేమం, సామాజిక సేవ కార్యక్రమాల్లో అగ్రగామిగా నిలబడుతున్నారని శ్రీరాంపూర్ జీఎం సుభాని పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ఆయన 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రమాద రహిత ఉత్పత్తిలో కృషి చేసిన ఉత్తమ కార్మిక దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికులు, అధికారులను ఉద్దేశించి జీఎం సుభాని మాట్లాడుతూ సింగరేణి యాజమ్యాం చేపట్టి మీకోసం-మీఆరోగ్యం కోసం కార్యక్రమంలో భాగంగా కార్మికులకు మంచి ఆహారపు అలవాట్లు, యోగా, క్రీడల్లో నిత్యం పాల్గొడానికి అనేక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించిన పలువురు కార్మిక క్రీడాకారులను నగదు, బహుమతులతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌ఓటుజీఎం సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, ఏజెంట్లు మధుసూదన్, విజయభాస్కర్‌రెడ్డి, జాన్‌ఆనంద్, ఓసీపీ అధికారి కవీంద్ర, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కేంద్ర కమిటి నాయకులు ఏనుగు రవీందర్‌రెడ్డి, బంటు సారయ్య, మల్లారెడ్డి, కోటిలింగం, రాఘవరెడ్డి, పానుగంటి సత్తయ్య, నెల్కి మల్లేష్, పోశెట్టి, విజయ్, సంజీవరెడ్డి, ఎస్‌సీఎంఎల్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు అన్నయ్య పాల్గొన్నారు.


మందమర్రిలో జెండా ఆవిష్కరిస్తున్న జీఎం , శ్రీరాంపూర్‌లో..

● మందమర్రికి ఉజ్వల భవిష్యత్..

మందమర్రి: సింగరేణిలోనే మందమర్రి ఏరియాకు ఉజ్వల భవిష్యత్ ఉండే అవకాశాలు అధికంగా ఉన్నాయని మందమర్రి ఏరియా జీఎం రాఘవులు పేర్కొన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జీఎం కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు సింగరేణి ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్మిక కుటుంబాలను అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మందమర్రి ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరం 45 టన్నులను నిర్దేశించామని ఆయన తెలిపారు. ఏరియాకు పలు కొత్త ప్రాజెక్టులు రానున్నాయని పేర్కొన్నారు. సంస్థలో అధికారులు, కార్మికులు అనే తేడాలు లేకుండా అందరూ అంకితభావంతో పని చేస్తేనే సంస్థ ప్రగతి పథంలో ప్రయణిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం వెంకటేశ్వర్లు, కేకేఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ రామ్మూర్తి, డివైజీఎం పర్సనల్ గోవిందరాజు, కెకె1 గ్రూప్ ఏజెంట్ కుమారస్వామి, అన్ని గనుల డిపార్ట్‌మెంట్ల సంక్షేమ అధికారులు, హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.


గోలేటిలో పతాకావిష్కరణ చేస్తున్న జీఎం

● సంస్థ లక్ష్యాలను సాధిద్దాం..

రెబ్బెన : సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియాకు నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి కృషి చేద్దామని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రవిశంకర్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి ఏరియా గోలేటిటౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో 71వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఉత్తమ కార్మికులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికి బొగ్గు ఉత్పత్తి ఎంతో అవసరమన్నారు. ఉత్పత్తి లక్ష్యాల మేరకు సాధించినట్లయితే తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో పరిశ్రమలు రావడంతో పాటు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు పెరుగుతాయాన్నారు.

ఈ సందర్భంగా ఏరియాలో ఉత్తమ కార్మికులుగా ఎంపికైనా కె.రమేష్, ఎస్.రమేష్, ఎం.రాములు, శ్రీనివాసరావు, రమణరెడ్డి, గి రీష్ శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఓ టూ జీఎం కొండయ్య, డీవైపీఎంలు సుదర్శణం, రామశాస్త్రీ, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎన్.సదాశివ్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఎస్.తిరుపతి, ప్రాజెక్టు ఆఫీసర్లు మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులను

విజయవంతం చేయాలి

● జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి సంపత్‌కుమార్

శ్రీరాంపూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు, ధరలపై ఈ నెల 19,20 తేదీల్లో నిర్వహించనున్న రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(జీఎల్‌బీకేఎస్) రాష్ట్ర కార్యదర్శి సంపత్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో కార్మికులు, యువత విభాగాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రం, కుల, మత, ప్రాంతీయ దోపిడి వ్యవస్థ ప్రయోజనాలు కాపాడే పాలకులు అధికారంలో ఉండి విదేశీ, స్వదేశీ, బడా పారిశ్రామిక వేత్తల ప్రయోజనాలకు పాకులాడుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 19, 20 తేదీల్లో జరిగే శిక్షణ తరగతుల్లో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, కార్మికవర్గ ప్రయోజనాలు, దేశంలో నేటీ రాజకీయ భౌగోళిక పరిస్థితులు, కార్మిక చట్టాల అమలు తదితర సమస్యలపై రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ శిక్షణ తరగతులకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీవీ.కృష్ణ, రాష్ట్ర కార్యదర్వి సూర్యం, జాతీయ కార్యదర్శి ప్రదీప్, న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగారావు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు చాంద్‌పాషా, ఎస్‌సీసీడబ్ల్యూయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్రహ్మానందం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాఫర్‌లు పాల్గొన్నారు.

డిస్మిస్ కార్మికుల భిక్షాటన

మందమర్రి రూరల్: సింగరేణిలో పని చేస్తూ గైర్హాజరు పేరుతో డిస్మిస్ అయిన కార్మికులు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ డిస్మిస్ కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేసున్నా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించడం లేదన్నారు. అనారోగ్యాలతో కొంత మంది, పలు కారణాలతో కొంత మంది విధులకు గైర్హాజరు కావడంతో యాజమాన్యం వారిని విధుల నుంచి తొలగించి డిస్మిస్ చేసిందని పేర్కొన్నారు. వారి కుటుంబాలు దుర్భర జీవితా లను గడుపుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రతాప్, వాసాల సాగర్, మహిళా నాయకురాలు శరీఫ, డిస్మిస్ కార్మికులు, వారి కుటుంబాలవారు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు

● విప్ నల్లాల ఓదెలు



మంచిర్యాల టౌన్: అభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్లుగా తమ సర్కారు ముందుకెళ్తోందని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు చెప్పారు. జిల్లాకేంద్రంలోని జడ్పీ బాలుర పాఠశాల మైదానంలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయపతాకాన్ని ఆవిష్కరించాక జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఓదెలు ఏమన్నారో ఆయన మాటల్లోనే..

● మిషన్ భగీరథ..

మిషన్ భగీరథ పథకం ద్వారా ఈ ఏడాది చివరికల్లా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. మొదటి, రెండో విడతకు సంబంధించి రూ. 420 కోట్లు కేటాయించాం.

● డబుల్ బెడ్‌రూం ఇండ్లు..

జిల్లాకు 4550 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేశాం. మంచిర్యాలలోని రాజీవ్‌నగర్‌లో 120 గృహాలు, మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాల్లో 1230 గృహాలకు టెండర్లు పిలిచాం.

● హరితహారం..

2016-17లో అటవీ అభివృద్ధికి రూ. 16 కోట్ల 71 లక్షల నిధులు కేటాయించాం. మూడో విడత హరితహారంలో భాగంగా ఒక కోటీ 28 లక్షల మొక్కలు నాటి సంరక్షిస్తున్నాం.

● పశు సంవర్ధకశాఖ..

గొల్లకుర్మలను ఆర్థికంగా ఆదుకునేందుకు గొర్రెల పంపిణీకి శ్రీకారంచుట్టాం. ఒక్కో యూనిట్‌కు రూ. లక్షా 25 వేల చొప్పున 75 శాతం సబ్సిడీ అందిస్తున్నాం. జిల్లాలో 5,833 గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

● మత్స్య శాఖ..

జిల్లాలో వివిధ ప్రాజెక్టులతో పాటు 112 మత్స్యశాఖ చెరువులు, 161 గ్రామపంచాయతీ చెరువుల్లో ఈ ఏడాది కోటి రూపాయల ఖర్చుతో 125 లక్షల చేప పిల్లలు పోసేందుకు రంగం సిద్ధం చేశాం. మత్స్య సంఘాల కోసం 12 కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నాం.

● మిషన్ కాకతీయ..

జిల్లాలో 952 చిన్ననీటి వనరుల ద్వారా 82 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్నాం. ఆయా చెరువులకు జియో ట్యాగింగ్ పూర్తి చేశాం. ఈ ఖరీఫ్‌లో 69,700 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. మిషన్ కాకతీయ కింద చెరువుల పునరుద్ధరణ కోసం మొదటి విడత రూ. 23 కోట్ల 25 లక్షలు, రెండవ విడత రూ. 20 కోట్ల 73 లక్షలు, మూడో విడత రూ. 34 కోట్ల 75 లక్షలు కేటాయించాం.

● సామాజిక పింఛన్లు..

ఆసరా పథకం కింద పెద్దమొత్తంలో పింఛన్లు అందజేస్తున్నాం. జిల్లాలో గత ఏప్రిల్‌లో 90, 387మందికి రూ. 10 కోట్లా 26 లక్షలు పంపిణీ చేశాం. 2, 275 మంది ఒంటరి మహిళలకు జూన్ నుంచి పింఛన్ అందిస్తున్నాం.

● స్వచ్ఛభారత్..

స్వచ్ఛభారత్‌లో జిల్లాను అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. డిసెంబర్ చివరికల్లా 57.43 శాతం మరుగుదొడ్లు పూర్తి చేస్తాం.

● గ్రామీణ ఉపాధిహామీ..

2017-18లో ఇప్పటి వరకు 1,21,752 జాబ్ కార్డులు పంపిణీ చేశాం. రోజుకు సరాసరి వేతనం రూ. 147 చెల్లిస్తుండగా 66 వేల 638 కుటుంబాలకు పని కల్పిస్తున్నాం.

● వైద్య ఆరోగ్య శాఖ..

జిల్లాకేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో 24 గంటల వైద్యసేవలు అందిస్తున్నాం. కేసీఆర్ కిట్ల వల్ల ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెరుగుతున్నాయి.

● వ్యవసాయ శాఖ...

ఖరీఫ్‌లో సుమారు రూ.కోటి రాయితీపై 1,585 క్వింటాళ్ల వరి, మినుము, పెసర విత్తనాలను అందించాం. జిల్లాలో పండ్ల తోటల విస్తీర్ణం పెంచేందుకు కృషి చేస్తున్నాం. 293.32 హెక్టార్లలో బిందుసేద్యం అమలుచేశాం.

● విద్యాశాఖ..

ప్రభుత్వ పాఠశాలల్లో 64 వేల 519 మంది విద్యార్థులు చదువుతుండగా, గతేడాది పదో తరగతి ఫలితాల్లో 83.28 శాతం ఉత్తీర్ణత సాధించారు. 128 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నాం.

● మార్కెటింగ్ శాఖ..

గతేడాది 170 కేంద్రాల ద్వారా లక్షా 6 వేల 386 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశాం. 13,600 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 16 గోదాములు నిర్మించనున్నాం.

ఘనంగా.. తిరంగా!

● జిల్లాకేంద్రంలో కన్నులపండువగా స్వాతంత్ర్య వేడుకలు



పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న కలెక్టర్ కర్ణన్

మంచిర్యాల టౌన్: జిల్లాకేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో 71వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. వివిధ దేశభక్తిగేయాలపై చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మంచిర్యాలలోని కార్మెల్ హైస్కూల్ విద్యార్థులకు ప్రథమ, లక్షెట్టిపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు ద్వితీయ, మంచిర్యాలలోని సెవెన్‌హిల్స్ పాఠశాల విద్యార్థులకు మూడో బహుమతి దక్కగా, అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళా, శిశు సంక్షేమ శాఖ శకటానికి ప్రథమ, మిషన్‌భగీరథ శకటానికి ద్వితీయ, విద్యాశాఖ శకటానికి తృతీయ బహుమతి లభించింది. సీఆర్‌పీఎఫ్ జవానులు తుపాకులతో నిర్వహించిన ప్రదర్శన ఆహూతులను కట్టిపడేసింది. ఆపద కాలంలో పోలీసులు స్పందించే తీరును కళ్లగట్టారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను అతిథులు, ప్రజలు సందర్శించారు. అనంతరం పలువురు దివ్యాంగులకు హోండా యాక్టీవా, ట్రై సైకిళ్లు, వీల్‌చైర్‌లు, వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, డీసీపీ జాన్‌వెస్లీ, గుడిపేట 13వ బెటాలియన్ కమాండెంట్ మూర్తి, మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ మామిడిశెట్టి వసుంధర, కమిషనర్ చింత శ్రీకాంత్, ఆర్డీఓ శ్యామలదేవి, మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా కో-ఆర్డినేటర్ అత్తి సరోజ, ఎంపీపీ బేర సత్యనారాయణ, జడ్పీటీసీ ఆశాలతతో పాటు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవకు 'ప్రశంస'



రాకేష్ | ఎండీ అజ్మత్‌అలీ | బీ ప్రభాకర్

71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ కర్ణన్, విప్ నల్లాల ఓదెలు ప్రశంసాపత్రాలు అందజేశారు. మొత్తం 233 మంది ఉన్నారు.

-మంచిర్యాల టౌన్



ప్రశంసాపత్రం అందుకుంటున్న జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్



కే అనిత | కే తిరుపతి | మూర్తి | దిలీప్ | సంజీవరెడ్డి | గజానంద్ | సత్యవర్ధన్



మడావి గంగరాం | శ్రీకాంత్‌రెడ్డి | చింత శ్రీకాంత్ | రచన | సుబాని | సుజాత



జగదీశ్ | జ్యోతి | విజయ్‌కుమార్ | శ్రీనివాస్ | వివేకానందరెడ్డి | వనిత | విశ్వనాథ్ | అప్పయ్య | నీలి శ్రీనివాస్ | గుండేటి యోగేశ్వర్ | చంద్రమోహన్ | రవికుమార్



శ్రీలత | శ్రుతి గోలి | లతీఫ్ | డేగ బాపు | భవానీసేన్ | మహేందర్ | అభినయ్ | మోహన్‌రెడ్డి | విష్ణువర్ధన్ | అంజలి | రెడ్డి విద్యాసాగర్

త్రివర్ణ శోభితం

పాత జిల్లా పరిధిలో

మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్‌లో మంత్రులు జోగురామన్న, ఇంద్రకరణ్‌రెడ్డి, విప్ నల్లాల ఓదెలు, శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ త్రివర్ణపతాకాలను ఆవిష్కరించి, వందనం సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. దేశభక్తిగేయాలపై విద్యార్థులు చేసిన నృత్యాలు, వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఆస్తులు, ఉత్తమ సేవలందించిన ప్రభుత్వోద్యోగులకు ప్రశాంసాపత్రాల పంపిణీ జరిగింది. మొత్తం మీద ఎటుచూసినా త్రివర్ణశోభ సంతరించుకోగా, ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి వెల్లివిరిసింది.

◆ ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్

- పాత జిల్లా పరిధిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న శకటాలు, స్టాళ్లు


ఆదిలాబాద్‌లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ


నిర్మల్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి అల్లోల


మంచిర్యాల: పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ ఓదెలు, కలెక్టర్ కర్ణన్


కురంభీం: పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, కలెక్టర్ చంపాలాల్


ఆదిలాబాద్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న మంత్రి జోగురామన్న తదితరులు


నిర్మల్‌లో సభా వేదికపై మంత్రి, కలెక్టర్, ఎస్పీ తదితరులు


మంచిర్యాల పరేడ్ గ్రౌండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తున్న అతిథులు


కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వేడుకలకు హాజరైన ప్రముఖులు


కుమరంభీంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన


మంచిర్యాలలో జాతీయ జెండాలతో ఉన్న విద్యార్థులతో ఎస్ఐ సుమనారెడ్డి


నిర్మల్‌లో విద్యార్థుల నృత్య ప్రదర్శన


మంచిర్యాల పరేడ్ గ్రౌండ్‌లో హెల్మెట్‌లతో ప్రదర్శన ఇస్తున్న ఆర్‌టీఏ కార్యాలయ సిబ్బంది


మంచిర్యాల పరేడ్ గ్రౌండ్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థులు


కుమరంభీంలో నృత్యం చేస్తున్న విద్యార్థులు


ఆదిలాబాద్‌లో విద్యార్థి గుస్సాడి నృత్య ప్రదర్శన

కుమరంభీం జిల్లాలో చిన్నారి నృత్య ప్రదర్శన


ఆదిలాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల నృత్య ప్రదర్శన



ఆదిలాబాద్‌లో హరితహారం శకటం


మంచిర్యాల పరేడ్ గ్రౌండ్‌లో అటవీశాఖ శకటం


నిర్మల్‌లో వైద్యారోగ్య శాఖ శకటం

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో ఐదో అక్షరం E
అపసవ్య దిశలో ఐదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18		3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R		C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4		-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N		B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14		2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6		6	4	2	1	3	5
C	O	U	S	I	N		N	S	O	C	U	I
1	2	3	4	5	6		6	4	2	1	3	5
R	E	A	S	O	N		N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5		12	1	21	7	8
S	M	I	L	E		L	A	U	G	H
+1	+2	+3	+4	+5		+1	+2	+3	+4	+5
T	O	L	P	J		M	C	X	K	M
20	15	12	16	10		13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5		2	9	7
I	C	E		B	I	G
-1	-2	-3		-1	-2	-3
H	A	B		A	G	D
8	1	2		1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5		3	8	1	9	18
T	A	B	L	E		C	H	A	I	R
+1	+3	+5	+7	+9		+1	+3	+5	+7	+9
U	D	G	S	N		D	K	F	P	A
21	4	7	19	14		4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ---------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60 I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96 L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ---------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లిక్ కల్పించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిష్‌వారు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలానీ బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలానీ

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం



కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్పించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) ఎ	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

Jobs ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in




భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు సురసుర కాగే నూనెలో కరకరలాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గరుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.


సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN SPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR FORUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BR Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

BR Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

HVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

2 - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00


శుక్రవారం నుండి

సాయిపూజ - సూరారం

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్

లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్

ఈ నెల 18న
బ్రహ్మాండమైన విడుదల



దేవి
70 ఎంఎం ఏ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి ఏ/సి - కూకట్‌పల్లి
వెంకటాద్రి ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్
సంతోష్ 70 ఎంఎం ఏ/సి - అబిడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	ASIAN సినీస్క్వేర్ ఏ/సి - ఉప్పల్
PVR సెంట్రల్ మాల్ ఏ/సి - పంజాగుట్ట	లక్ష్మీకళ - మూసాపేట్
PVR ఫోరం మాల్ ఏ/సి - కూకట్‌పల్లి	ASIAN జిపిఆర్ ఏ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN ఎంక్యూబ్ ఏ/సి - అత్తాపూర్
INOX ఎం.పి మాల్ ఏ/సి - కాచిగూడ	ASIAN RADHIKA రాధిక ఏ/సి - కాప్రా
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఏ/సి - అమీర్‌పేట్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinemas SHAMEERPET లియోనియో ఏ/సి - శామీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఏ/సి - మియాపూర్
Cinépolis మంజీరా మాల్ ఏ/సి - కూకట్‌పల్లి	MULTIPLEX HVK విజయలక్ష్మి ఏ/సి - ఎల్.బి.నగర్
Cinépolis CCPL ఏ/సి - మల్కాజ్‌గిరి	ASIAN షా షహెన్‌షా ఏ/సి - చింతల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
TIVOLI కాంప్లెక్స్ ఏ/సి - సికింద్రాబాద్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఏ/సి - కొంపల్లి	SVC ప్రతిమ ఏ/సి - కరీంనగర్

జెమిని మయూరి - వరంగల్	సాయికృష్ణ - కరీంగనగర్	దేవి ఏ/సి - నిజామాబాద్
శ్రీనివాస ఏ/సి - ఖమ్మం	శ్రీనివాస - మహబూబ్‌నగర్	కృష్ణప్రియ ఏ/సి - కోదాడ

మరియు అభిమాన థియేటర్లలో

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన **4వ వారం**



సుదర్శన్
35 ఎంఎం ఏ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.15,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.15	SVC **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45	Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM	ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25	TIVOLI టివోలి ఏ/సి -11.00,4.50,7.50	ASIAN RADHIKA రాధిక ఏ/సి - కాప్రా 1.45,7.40
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15	Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40	ASIAN ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR ఏ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35	మీరజ్ ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10	MULTIPLEX HVK బివికె ఏ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20	ASIAN - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40	Cinetown ఏ/సి - మియాపూర్ 2.45,9.30
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15	ASIAN ఏ/సి - హన్మకొండ - 1.45,4.30
Cinemas SHAMEERPET బిగ్‌సినిమాస్ - శామీర్‌పేట్ 10.30PM	INOX జివికె - బంజారాహిల్స్ 2.00,7.30	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి1.00,8.00	INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00	ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15
Cinépolis సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30	

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.15,6.15	**జ్యోతి** - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	**శ్రీసాయిరాం** - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	**సుష్మ** - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	**నర్తకి** - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఏ/సి - కరీంనగర్	SVC దేవి 70 ఏ/సి - జనగాం	SVC రామకృష్ణ ఏ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఏ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఏ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఏ/సి - తొర్రూర్

ఖమ్మం
వినోద ఏ/సి - ఖమ్మం
దుర్గా ఏ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఏ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఏ/సి- ఇల్లందు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఏ/సి - జగిత్యాల
విమల్ ఏ/సి - సిరిసిల్లా
సంగీత ఏ/సి - పెద్దపల్లి
లక్ష్మి 70 ఏ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్
విజయ ఏ/సి - నిజామాబాద్
ప్రియా ఏ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఏ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఏ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఏ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఏ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఏ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఏ/సి - నిర్మల్
బాలాజీ ఏ/సి - బెల్లంపల్లి

మెదక్
సినీమ్యాక్స్ ఏ/సి - మెదక్
సీతారామ ఏ/సి- సిద్దిపేట
రుక్మిణి ఏ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఏ/సి - తాండూర్
భవాని ఏ/సి - పరిగి

ఉత్తములకు అవార్డులు అందజేత

ఆసిఫాబాద్‌రూరల్: గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న నాల్గో తరగతి ఉద్యోగులకు మంగళ వారం జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కృష్ణనాయక్ అందజేశారు. ఈ సందర్భంగా డీటీడీఓ కృష్ణనా యక్ మాట్లాడు తూ అవార్డులు పొందిన వారు స్ఫూర్తితో ముందుకుసాగాలన్నారు. ఈ కార్యక్ర మంలో డీసీడీఓ శకుంతల, ఏఓ మల్లారెడ్డి, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా ఆధ్యక్షుడు కెబిసి నారాయణ, కుమరం భీం జిల్లా ఆధ్యక్షుడు భగవాన్, కార్యదర్శి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రశంస పత్రాలు పొందిన సిబ్బందితో డీటీడీఓ కృష్ణనాయక్

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని తాళ్ళపల్లి, కృష్ణకాలనీల్లో మంగళ వారం కృష్ణాష్టమి వేడుకలను ని ర్వహించారు. తాళ్ళపల్లిలో కృష్ణున్ని ఉత్సవ విగ్రహాన్ని ఊరే గిస్తూ రథోత్సవం నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహిం చారు. కృష్ణకాలనీలో గీత సత్సం గం ఆధ్వర్యంలో ఆలయ కమిటి అధ్యక్షుడు గొట్టం తిరుపతిరెడ్డి ఆ ధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుక లు ప్రారంభించారు. ఈ సం దర్భంగా సత్సంగం మహిళలు గీత పారాయణం చేస్తూ కోలాటా లతో అలరించారు. తాళ్ళపల్లి ఎంపీటీసీ బండారి సుధాకర్, వార్డు సభ్యులు రుకుం తిరుమల్, జాగృతి మండల అధ్యక్షుడు నామాల సాయికిరణ్, గ్రామ పె ద్దలు తిరుపతి, రాజయ్య, స్వామి, సుభాష్‌ల ఆధ్వర్యంలో కృష్ణాష్ట మి వేడుకలు నిర్వహించారు.

దండేపల్లి : శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని దండేపల్లి మండలం కాసి పేట గ్రామంలో సోమవారంరాత్రి కాసిపేట గ్రామ సర్పంచు అంబడిపల్లి శ్రీలత-రవీందర్ ఆధ్వర్యంలో గోపాల కాల్వల వేడుకలు, శ్రీకృష్ణాష్టమి వేడుక లను ఘనంగా నిర్వహించారు. మహిళలు హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉట్టికొట్టె కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.

కొత్తగా 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్

● ప్రస్తుతం 1200 మెగావాట్ల ప్లాంటుకు అదనంగా ఏర్పాటుకు చర్యలు
● పెగడపల్లి సింగరేణి పవర్‌ప్లాంట్ ఈడీ సంజయ్‌కుమార్ సూర్


పవర్‌ప్లాంట్ ఆవరణలో జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న ఈడీ సంజయ్‌కుమార్ సూర్, జీఎం రాజేశ్


జీఎం కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటి, పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న ప్లాంట్ ఈడీ, జీఎం, అధికారులు

జైపూర్ : పెగడపల్లి శివారులోని సింగరేణి థర్మల్ పవర్ కార్పొరేషన్(ఎస్‌టీపీసీ) ఆవరణలో ప్రస్తుత 1200 మెగావాట్లకు అదనంగా మరో 800 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్లాంట్ ఏర్పాటుచేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ) సంజయ్‌కుమార్ సూర్ పేర్కొన్నారు. ప్లాంట్ ఆవరణలో మంగళవారం ఉదయం జీఎం రాజేశ్‌తో పాటు ఇతర అధికారులతో కలిసి 71వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ అనుమతులు పొందిన వెంటనే 800 మెగావాట్ల ప్లాంట్ పనులు ప్రారంభిస్తామన్నారు. 1200 మెగావాట్ల ప్లాంటును నిర్మించిన అనుభవంతో గడువులోగా పూర్తిచేస్తామన్నారు. గతంలో ప్లాంట్ నిర్మాణానికి ఇక్కడి అధికారయంత్రాంగం చిత్తశుద్ధితో పని చేసిందని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ప్రజల అవసరాల మేరకు ప్లాంట్ నుంచి 1200 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్ర ప్రజల అవసరాలకు అందజేస్తున్నామని ఈడీ చెప్పారు. అధికారులు, ఉద్యోగులు, కార్మికులు అంకితభావంతో పనిచేయడం వల్లే లక్ష్యం మేరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలుగుతున్నామన్నారు. అనంతరం అధికారులతో కలిసి సైట్‌ఆఫీస్ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటిన ఆయన, స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ఈడీ సంజయ్‌కుమార్ ప్రశంసాపత్రాలు అందజేశారు.


పోలీస్ బెటాలియన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కమాండెంట్ జీవీఎస్ మూర్తి


పోలీసుల గౌరవ వందనం

పోలీస్ బెటాలియన్‌లో ఘనంగా జెండా పండుగ

● కమాండెంట్ జీవీఎస్ మూర్తి చేతుల మీదుగా పతాకావిష్కరణ
● పోలీసుల ప్రత్యేక కవాతు

మంచిర్యాల రూరల్: మంచిర్యాలలోని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ (టీఎస్‌ఎస్‌పీ) 13వ బెటాలియన్‌లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. బెటాలియన్ కమాండెంట్ జీవీఎస్ మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణే తమ ధ్యేయమని పేర్కొన్నారు. పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు లెనిన్‌బాబు, సతీష్‌కుమార్, ఆర్‌పీసింగ్, డాక్టర్ శ్రీధర్, పోలీస్ సంక్షేమ సంఘం నాయకులు దశరథం, చిరంజీవి పాల్గొన్నారు.

● **ప్రశంసాపత్రాల అందజేత**

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా 13వ పోలీస్ బెటాలియన్‌కు చెందిన పలువురు పోలీసులకు మంచిర్యాల కలెక్టర్ ఆర్వీ కర్ణన్ జిల్లాకేంద్రంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. అందుకున్నవారిలో ఆర్‌ఐలు ఎం సతీష్‌కుమార్, లెనిన్‌బాబు, ఆర్‌ఎస్సై శ్రీధర్, ఏఆర్‌ఎస్సై సతీష్, హెచ్‌సీ సీహెచ్ శ్రీనివాస్, పీసీ సాయిరాజేశ్, ఎం నగేశ్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ తదితరులు ఉన్నారు.

దేవాలయాల అభివృద్ధే ధ్యేయం

● మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి


ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి కుటుంబ సభ్యులు

సారంగాపూర్ : దేవాలయాల అభివృద్ధే తమ ధ్యేయమని గృహ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. మంగళవారం నిర్మల్ జిల్లా సారంగపూర్ మండలంలోని అడెల్లి మహాపోచమ్మ దేవాలయం వద్ద నిర్మించిన పంప్ హౌజ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడెల్లి మహాపోచమ్మ ఆలయం వద్ద రూ. కోటితో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. బోథ్ నుంచి దేవాలయం వరకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయనున్నట్లు చెప్పారు. పోచమ్మవద్దకు వచ్చే భక్తులకు తాగునీరందించేందుకు 2 లక్షల లీటర్ల సామర్థ్యంతో నీటిశుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. రూ. 25 లక్షలతో అదనపు మరుగుదొడ్ల పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకుముందు మంత్రి ఆలయంలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ్‌మహ్మద్, అడెల్లి మహాపోచమ్మ దేవాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేశ్ చక్రవర్తి, ఎఫ్‌ఎస్‌సీఎస్ డైరక్టర్ రాంకిషన్ రెడ్డి, సర్పంచ్ దేవిశంకర్ మండల ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంరెడ్డి మాజీ అడెల్లి మహాపోచమ్మ దేవాలయం చైర్మన్‌లె మాదవ రావు, ఊట్ల రాజేశ్వర్, నాయకులు మధుకర్ రెడ్డి, మల్లేశ్‌తో పాటు ఆయా శాఖల అధికారులు ఉన్నారు.


కుంటాల హనుమాన్ ఆలయంలో కాగడ హారతిలో పాల్గొన్న భక్తులు

కుంటాలలో ఘనంగా కృష్ణాష్టమి

కుంటాల : నిర్మల్ జిల్లా కుంటాల మండలకేంద్రంలో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్థానిక హనుమాన్ ఆలయంలో అభిషేకం, కాగడహారతి, పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణ చిత్రపటాన్ని ప్రత్యేక పల్లకిలో బాజాబజంత్రీల నడుమ ఊరేగించారు. అనంతరం ఉట్లుకొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్నదానం చేశారు. ఈ వేడుకలకు నర్సాపూర్, లోకేశ్వరం, భైంసా మండలవాసులతో పాటు మహారాష్ట్ర నుంచి సైతం పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గ్రామంలోని ప్రాచీన శ్రీకృష్ణ ఆలయంలో సోమవారం రాత్రి నుంచి ప్రత్యేక భజనలు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై యూనుస్ అహ్మద్ అలీ బందోబస్తు నిర్వహించారు.

ముగిసిన తీజ్ మహోత్సవం


లింగాపూర్‌లో తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు

లింగాపూర్ : కుమరం భీం జిల్లా లింగాపూర్ మండలంలోని గిరిజన తండాల్లో తీజ్ ఉత్సవాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు లంబాడా సంప్రదాయాల ప్రకారం మామిడిపెల్లి, కొత్తపల్లి, లొద్దిగూడ, దాంపూర్ లంబాడీ తండాల్లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్లి కాని యువతులు ఆటపాటల్లో మునిగి తేలారు.